అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 10 జూలై 2024 పేజీలు : 04

# జడ్పీ చైర్మపర్సన్ తీరుపై ఎమ్మెల్యే దగ్గుపాటి అసహనం

- ప్రజా సమస్యలపై చర్చించాలంటూ డిమాండ్ - ప్రభుత్వాసుపత్రికి ఇచ్చే బడ్జెట్ పెంచండి
- అది ఉమ్మడి ప్రజలందరికీ ఉపయోగపడే అంశం - జడ్పీ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యేలు



జడ్పీ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేలు

**అనంతపురం అర్బన్, జూలై 9 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన తొలి జడ్పీ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు చర్చించకుండా అధికారులు, మీరు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని ఆయన అన్నారు. ముందుగా తొలిసారి జడ్పికి వస్తున్న నేపథ్యంలో అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు అనంతపురం, హిందూపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, బికె.పార్థసారధి, సహచర శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెస్‌రాజు, అమిలినేని సురేంద్రబాబు, పల్లె సింధూరరెడ్డితో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నివాళులు అర్పించారు. అనంతరం మిగిలిన ఎమ్మెల్యేలతో కలిసి సమావేశానికి హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వాసుపత్రికి తక్కువ బడ్జెట్ విడుదల చేస్తున్నారని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఒక్క సర్వజన ఆసుపత్రికి రోజుకు 1200 నుంచి 1400 వరకు పేషంట్లు వస్తున్నారని, దీనికి తోడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సేవలు కూడా ప్రారంభమయ్యాయన్నారు. అయితే ప్రస్తుతం నాలుగైదు వందల మందికి సరిపడా బడ్జెట్ మాత్రమే విడుదల చేస్తున్నారని దీనిని పెంచాలన్నారు. అలాగే ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ.. ఎంపి ఎమ్మెల్యేలు ఆసుపత్రికి వెళ్లినప్పుడు చాలా సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. వాటన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు జిల్లాలో చాలా ప్రజా సమస్యలు ఉండగా, సమావేశంలో అధికారులు, జడ్పి చైర్‌పర్సన్ ఒకరిపై ఒకరు నింధలు వేసుకుంటూ చర్చ సరిగా సాగడం లేదని దగ్గుపాటి అన్నారు. గత ఐదేళ్లలో ఉమ్మడి జిల్లాలో ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలన్న దగ్గుపాటి డిమాండ్ చేశారు. అధికారులు, జడ్పి చైర్‌పర్సన్ ప్రజా సమస్యలపై చర్యలు జరపాలని ఆయన సూచించారు. దగ్గుపాటి చేసిన వ్యాఖ్యలు మరికొందరు జడ్పిటిసిలు మద్దతు పలికారు. ముందు ప్రజా సమస్యలు చర్చి ంచాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# గరం గరంగా సాగిన జిల్లా జడ్పి సమావేశం

- సిఈఓ, డిప్యూటీ సిఈఓలపై చర్యలు తీసుకోవాల్సిందే..!
- ప్రజా ప్రతితినిధులను ప్రతి అధికారి గౌరవించాల్సిందే..
- కలిసి కట్టుగా అభివృద్ధికి కృషి చేద్దాం
- ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి
- జడ్పి సమావేశంలో ప్రజా ప్రతినిధులు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయగిరిజమ్మ

అనంతపురం సిటీ, జులై 9 ప్రభాతవార్త

జిల్లా పరిషత్ సిఈఓ, డిప్యూటీ సీఈఓలపై చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులను గౌరవించని అధికారులను ఉపేక్షించ వద్దని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతోపాటు పలువురు జడ్పిటిసిలు డిమాండ్ చేయగా టిడిపి ఎంపిలు, ఎమ్మెల్యేలు వారికి మద్దతుగా నిలిచి విచారించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశాన్ని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్, సత్యసాయిజిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, హిందూపురం అనంతపురం పార్లమెంట్ సభ్యులు బికె.పార్థసారధి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణిశ్రీ, అమిలినేని సురేంద్రబాబు, దగ్గుపాటి ప్రసాద్, జేసి అస్మిత్‌రెడ్డి, ఎంఎస్.రాజు, గుమ్మనూరు జయరామ్, కందికుంట వెంకట ప్రసాద్ జడ్పి సీఈఓ నిదియాదేవి, డిప్యూటీ సీఈఓ లలిత దేవిలు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఇటీవల మృతి చెందిన పెనుకొండ జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములుకు నివాళులు అర్పించి, మౌనం పాటించారు. అనంతరం నూతనంగా ఎంపికైన ఎంపి, ఎమ్మెల్యేలను అభినందించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. గత జడ్పి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ఆమోదించిన అజెండా రికార్డులను అధికారులు పోగొట్టారని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. అదే విధంగా గతంలో జడ్పి డిప్యూటీ సీఈఓ దళిత జడ్పిటిసిని అవమానించారని ప్రజా ప్రతినిధులను సీఈఓ కూడా అవమానించారని వారిపై చర్యలు తీసుకోవాలని అనంతపురం రూరల్ జడ్పిటిసి చంద్రతోపాటు పలువురు జడ్పిటిసిలు డిమాండ్ చేయగా జడ్పి చైర్మన్ కూడా వారికి మద్దతుగా నిలిచారు. వారికి మద్దతుగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సైతం నిలిచి జాయింట్ కలెక్టర్‌ను విచారణ అధికారిగా నియమించి సిఈఓ, డిప్యూటీ సీఈఓలపై విచారణ జరిపించాలని కలెక్టర్‌కు సూచించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ తన దృష్టికి ఈ అంశం రాలేదని, తప్పనిసరిగా విచారణ జరిపిస్తామని భరోసా ఇచ్చారు. అతేకాకుండా జిల్లాలోని ప్రజా ప్రతినిధులను ప్రతి అధికారి గౌరవించేలా అనిన శాఖల అధికారులకు తెలియజేస్తామని భరోసా ఇచ్చారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పింఛన్‌దారులందరికీ ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం రూ.7వేలు అందించారని, అందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మాణం చేసి జిల్లా పరిషత్ ద్వారా తీర్మాణం చేసి కృతజ్ఞతలు తెలియజేసి తీర్మాణం చేద్దామని సూచించారు. దీనిపై పలువురు వైకాపా జడ్పిటిసిలు జిల్లాలో అనేక మందికి పింఛన్లు వైసీపీ మద్దతు దారులని ఇవ్వలేదని, వారికి కూడా పెన్షన్ అందించాలని సూచించగా ఎమ్మెల్యేలకు జడ్పిటిసిలకు వాగ్వివాదం చోటు చేసుకుంది. దీనిపై తాడిపత్రి ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి మాట్లాడుతూ.. అర్హులందరికీ పెన్షన్లు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్ష అని తప్పనిసరిగా అర్హులందరికీ పెన్షన్లు అందేలా చూస్తామని పేర్కొన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ విభాగంపై జరిగిన చర్చలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు అక్రమంగా కోట్లాది రూపాయల జడ్పి నిధులను పాలక వర్గం ప్రమేయం లేకుండానే మళ్లించారని వారిని సరెండర్ చేస్తూ గతంలో తీర్మాణాలు చేస్తే తీర్మాణాల రికార్డులను కూడా మాయం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో సాగునీటి సమస్య అధికంగా ఉన్నా వాటికి నిధులు కేటాయించకుండా తమ కమిషన్ల కోసం నిధులు మళ్లించారన్నారు. అంతేకాకుండా గత జడ్పి సమావేశంలో ఫిల్టర్ బెడ్స్ మార్చాలని సూచించినా దానిని పట్టించుకోలేదని, అక్రమార్కులకు మద్దతుగా సీఈఓ కూడా నిలిచారని, అధికారులు అవినీతి మరకను తమ పాలక వర్గానికి అంటించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. నిధులు మళ్లింపుపై సరైన సమాచారం ఇవ్వకుంటే వెళ్లిపోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంచి నీటి సమస్య అధికంగా ఉందని, అన్ని గ్రామాలకు తాగునీరు అందించే విధంగా ఎంపిలు, ఎమ్మెల్యేలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా జిల్లాలో హంద్రీనీవా నీరును అన్ని చెరువులకు అందించాలని ఆ దిశగా కలెక్టర్ చొరవ చూపాలని ఎంపి, ఎమ్మెల్యేలు సూచించారు. జిల్లాలోని రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా పలువురు సభ్యులు సూచించారు. మడకశిర నియోజకవర్గంలో ఆర్‌బికె, సచివాలయ భవనాల నిర్మాణాలలో పెద్ద ఎత్తున సిమెంట్ గోల్‌మాల్ జరిగిందని, వాటిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అధికారులను కోరారు. జలజీవన్‌మిషన్ ద్వారా జిల్లాకు విడుదలైన వివరాలను అందించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. గుంతకల్లు నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని గుమ్మనూరు జయరామ్ కలెక్టర్‌ను కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో నీటి సమస్యలు, రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. రైతులకు భైరవాని తిప్ప ప్రాజెక్టు పరిధిలో భూ సేకరణ బకాయిలు ఇవ్వాల్సి ఉందని వాటిని అందించి పనులను పూర్తి చేయాలని సూచించారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 600 మందికి మాత్రమే బడ్జెట్ విడుదలవుతోందని, అయితే 1000 మంది చికిత్స పొందుతున్నారని, మిగిలిన వారికి కూడా బడ్జెట్ అందేలా చొరవ చూపాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా సభ్యులు తీసుకొచ్చిన పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు అందేలా చూస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఏ రోజు ఎంత విస్తీర్ణంలో పంట సాగు చేశారో వివరాలు ప్రతిరోజు తమకు అందించాలని వాటిని బట్టి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారిస్తామన్నారు. సత్యసాయి జిల్లాలో సభ్యులు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని ఇన్‌చార్జ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో కూటమి తరుపున ఎంపికైన ఎంపిలు, ఎమ్మెల్యేలే ఉన్నారని జిల్లా అభివృద్ధికి రూ.200 కోట్లునిధులు తీసుకురావాలని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ వారికి సూచించారు. దీనిపై ఎంపి పార్థసారధి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి జిల్లా అభివృద్ధికై ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి జిల్లా అభివృద్ధికి పాటు పడతామని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులంతా సమిష్టిగా పని చేసి జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురుజడ్పిటిసిలు ఆయా మండలాల పరిధిలోని సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ కలెక్టర్‌లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో 9 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపిలు సమావేశానికి హాజరు కావడం, వైకాపాకు చెందిన జడ్పిటిసిలు వారితో పలు అంశాలపై వాగ్వివాదం చేయడం, ప్రజా సమస్యలపై టిడిపి ప్రజా ప్రతినిధులతోపాటు జడ్పి చైర్మన్, జడ్పిటిసిలు, ఎంపిపిలు గళం విప్పడంతో దాదాపు 4 గంటలకుపైగా వాడివేడిగా జిల్లా పరిషత్ సమావేశం జరిగింది. కార్యక్రమంలో పలు విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఎంపిలు, ఎమ్మెల్యేలు, జడ్పిటిసిలు



పార్థసారధితో వాదిస్తున్న జడ్పిటిసిలు

# నియోజకవర్గంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించండి

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



జడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జులై 9 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్యసమావేశంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జడ్పి కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వ సభ్య సమావేశానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నియోజకవర్గాల శాసనసభ్యులు, అనంతపురం, హిందూపురం పార్లమెంట్ సభ్యులతో కలసి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె నియోజకవర్గంలోని పలు సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస ్య ఉ ందని వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌వినోద్‌కుమార్‌కు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రతి శాఖలోనూ అవినీతి జరిగిందని, ముఖ్యంగా నాడునేడు పథకం కింద నియోజకవర్గంలోని ఏ పాఠశాల అభివృద్ధి చెందలేదని ఆమె విమర్శించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు అన్ని అద్వాన స్థితిలో ఉందన్నారు. నార్పల మండల కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండాలని ఆమె తెలిపారు. గ్రామల్లో సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహణ కల్పించాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

# ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి రూటే వేరు



**అనంతపురం, జులై 9 ప్రభాతవార్త బ్యూరో**

తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి రూటే వేరన్నట్లు మంగళవారం అనంతపురంలోని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా జిల్లా పరిషత్ ఆవరణంలో ఉన్న మాజీ రాష్ట్రపతి దివంగత నీలం సంజీవరెడ్డి, మాజీ సమితి ప్రెసిడెంట్ దివంగత జేసి నాగిరెడ్డి విగ్రహాలకు ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే అస్మిత్‌రెడ్డి సమావేశంలోకి వెళ్లే ముందర ఇద్దరి విగ్రహాలకు పులహారాలు వేసి సమావేశంలోకి అడుగు పెట్టారు.



మాజీ రాష్ట్రపతి దివంగత నీలం సంజీవరెడ్డి, మాజీ సమితి ప్రెసిడెంట్ దివంగత జేసి నాగిరెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరిస్తున్న తాడిపత్రి ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి

# ఆర్జెడి అక్రమాలపై వివరాలు అందజేయండి

## - డీఈఓకు జిల్లా కలెక్టర్ ఆదేశం

**అనంతపురం న్యూటౌన్, జులై 9 ప్రభాతవార్త**

**వార్త ప్రభావం**

తాజా మాజీ కడప ఆర్జెడి వై.రాఘవరెడ్డి ఇటీవల ఉరవకొండ పట్టణంలో కూలిపోయే భవనంలోని శ్రీ మహేశ్వరి ప్రైవేట్ స్కూలుకు అడ్డగోలుగా అనుమతులు ఇస్తూ అక్రమాలకు పాల్పడడంపై ఈ నెల 9న వార్త దినపత్రికలో అనంతలో ఆర్జెడి అక్రమాలు వెలుగులోకి అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఇందుకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ స్పందించారు. ఆ ప్రైవేట్ స్కూలు నిబంధనల ప్రకారంగా నడుస్తుందా..? లేదా..? నిబంధనలు పాటించుకోకపోతే మీరు ఎలాంటి చర్యలు తీసుకున్నారో వాటి వివరాలతోపాటు అన్ని వివరాలు సమగ్రంగా తనకు అందజేయాలని జిల్లా కలెక్టర్ డీఈఓ బి.వరలక్ష్మిను మంగళవారం ఆదేశించినట్లు సమాచారం. ఆ ప్రైవేట్ స్కూల్ భవనం సరిగ్గా నిర్మాణం జరగలేదని, అనుమతులు లేకుండా ఐదు అంతస్తులు నిర్మించారని ఇదివరకే డిఈఓ తన విచారణలో గుర్తించడం జరిగింది. ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తూ ఈ ప్రైవేట్ స్కూలుకు హై స్కూల్ సెక్షన్ అనుమతులు ఇవ్వకూడదని ఆర్జెడికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఆ ప్రతిపాదనలను ఆయన లెక్క చేయకుండా తాను ఏమి చేసిన చెల్లుతుందనే భావనతో అడ్డగోలుగా అనుమతులు ఇస్తూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణ లు బలంగా వినపడుతున్నాయి. ఆ ఆర్జెడి మొదటి నుంచి వివాదాస్పదాలకు కేరాఫ్‌గా మారారు. తన అధికారిని ౨ అందిన కాటుకు దోచుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లడంతో ఆయన్ను సరెండర్ చేస్తూ ప్రభుత్వం సోమవారం జీవోను జారీ చేసింది. కర్నూలు డిఈఓ కె.శామ్యూల్‌కు ఆర్జేడీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అంతేకాకుండా ఆయనపై ప్రభుత్వం విచారణ కూడా వేసింది. ఇలాంటి పరిస్థితుల్లో అనంతపూర్ జిల్లాలో కూడా ఆయన అక్రమాలు బయటకు రావడంతో అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. విద్యార్థుల ప్రాణాలను గాలికి వదిలేసి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులిచ్చిన తాజా మాజీ ఆర్జెడిపై ఉన్నత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఆర్జేడి అక్రమాలను వార్త దినపత్రిక ఆధారాలతో సహా వెలుగులోకి తీసుకురావడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో తీవ్ర చర్చ జరుగుతుంది.

# పుట్టపర్తి నియోజకవర్గంలో తాగునీటి సమస్య తీర్చండి

- ఏ పథకానికి ఎన్ని నిధులు మంజూరయ్యాయి
- ఎంత బకాయి ఉందని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈని ప్రశ్నించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర

**పుట్టపర్తి రూరల్ జులై 09 ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కరించాలని శాసనసభ్యురాలు పల్లె సింధూరరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న సంధూరరెడ్డి మాట్లాడుతున్న ఉందని వెంటనే పరిష్కరించాలని కొరారు. నల్లమాడ మండలం చౌటుకుంటపల్లి సుబ్బరాయుడు పల్లి ఒడిసి మండలంలో నాయనవారిపల్లి కమ్మవారిపల్లి వేమారెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో అలాగే పుట్టపర్తి మండలంలో బత్తలపల్లిలో ప్రభుత్వం నిర్మించిన గృహనిర్మాన న వ ు దా య ా ల ల్లో తాగునీటి సమస్యతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగునీటి పథకాలకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు ఎన్ని నిధులు ముంజూరు అయ్యాయో ఆర్డబ్ల్యు ఎస్ అధికారులు తెలపాలని ప్రశ్నిం చారు. పుట్టపర్తి ప్రజల దాహర్తి తీర్చడానికి గతంలో టిడిపి ప్రభుత్వం 110 కొట్లు మంజూరు చేసిందన్నారు. అయితే ఆ తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ పథకాన్ని నెరవేర్యం చేసిందన్నారు. సత్యసాయి తాగునీటి పథకం ఎల్ అండ్ టి వారు గతంలో నిర్వహించే వారని ఎందుకు మార్చాల్సి వచ్చిందని ప్రశ్నించారు. అందులో పనిచేసే వారికి పెండింగ్ ఎన్ని నెలలు వేతనాలు ఇవ్వాలని ప్రశ్నించారు. ఈ వివరాలన్ని నివేదికలు ఇవ్వాలని కొరారు. అన్ని వివరాలు అందజేస్తామని ఆర్డబ్ల్యు ఎస్ ఈ సమాధానం ఇచ్చారు.

## అక్రమ కేసులు బనాయించడం అప్రజాస్వామ్యం

### - మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్



కేసు వివరాలను అడిగి తెలుసుకుంటున్న మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్

**సోమందేపల్లి, జులై 9 ప్రభాతవార్త**

మండలంలోని వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనా యించడం అప్రజా స్వామ్యమని మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నాగినేని చెరువు సర్పంచుపై కుటుంబంపై కేసు నమోదు చేయడంపై మాజీ మంత్రి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎ స్సై విజయ్‌కుమార్, ఎస్సై మురళీతో వివరాలడిగితెలుసుకున్నారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ..మండలంలో అనేక మంది వైసీపీ నాయకులపై కూటమి నాయకులు దాడి చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని పోలీస్ డిపార్ట్‌మెంట్ వాళ్లకూడా అధికార పార్టీకి వంతుపాడుతున్నారని ప్రజాస్వామ్య మద్దంగా అధికారులు ప్రవర్తించాలని అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులపై ప్రైవేటు కేసులు నమోదు చేసి న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పేర్కొన్నారు. అధికార పార్టీ నాయకులు ఇలాగే ప్రవర్తిస్తే దీనిపై చ్యలు తీసుకొని రోడ్డెక్కి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నరసింహమూర్తి, వైస్ ఎంపిపి వెంకట్ నారాయణరెడ్డి, గుడిపల్లి కళ్యాణ్, జగదీష్, సర్పంచులు అంజినాయక్, కిష్టప్ప, కంబాలప్ప, కుమార్ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న సర్వ సభ్యసమావేశం

**గుడిబండ, జులై 9 ప్రభాతవార్త**

ఈ నెల 12వ తేదిన గుడిబండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ బంగారమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సమావేశానికి శాసనసభ్యులు ఎంఎస్.రాజు హాజరవుతారని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. అలాగే మండల అధికారులు తమ శాఖలకు సంబంధించి పూర్తి వివరాలతో సమావేశానికి హాజరు కావాలని తెలిపారు.

## ఘనంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జన్మదిన వేడుకలు



కేక్‌ను కట్ చేసి పార్టీ నేతలకు తినిపిస్తున్న జింకా చంద్రశేఖర్

**ధర్మవరం రూరల్, జులై 9 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జింకా చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు స్థానిక బిజెపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కగ్గోలు హరీస్ హాజరయ్యారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. బిజెపి పార్టీ కోసం జింక చంద్రశేఖర్ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీకి చేసిన సేవలు మరువలేనివని పార్టీని నమ్ముకుని పని చేసిన ప్రతి నాయకుడికి గుర్తింపుతో భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగడానికి అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేసు, గుండా పుల్లయ్య గిర్రాజు రవి, డోలా రాజారెడ్డి, శంకర చంద్రశేఖర్, గిర్రాజు నగేష్, పుట్లూరు నరసింహులు, మంజునాథ్, నాగరాజు, జింకా ప్రవీణ్ మల్లికార్జున, రామ శేఖర్, గట్టు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

### - స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

**పావగడ, జులై 9 ప్రభాతవార్త**



తాలూకా స్థాయి అధికారుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

పావగడ నియోజకవర్గంలో డెంగ్యూ, మలేరియా వంటి సాంక్రమిక రోగాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి. వెంకటేష్, వైద్యాధికారి డాక్టర్ కిరణ్‌కు సూచించారు. మంగళవారం తాలూకా స్థాయి అధికారులతో తాలూకా పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన త్రైమాసిక ప్రగతి పరిశీలనా సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామపంచాయితీ పిడిఓలుకూడా గ్రామాలలోస్వచ్ఛతను కాపాడేలాచర్యలు తీసుకోవాలన్నారు. తాలూకాలో ఉపాధ్యాయుల కొరత ఉందని బిఇఓ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే భర్తీ చేసేందుకు సంబంధిత మంత్రితో అధికారులతోనూ చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ పంచాయితీలోని క్రియాయోజన చేసేటప్పుడు పాఠశాలల అభివృద్ధికి మొదట ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఐటిఐ, డిప్లమా కళాశాల నిర్మాణాలను త్వరలోనే స్థల సేకరణ చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. శక్తి యోజన ద్వారా ప్రతి గ్రామానికి కెఎస్ఆర్టిసి బస్సు నడపడానికి ఆర్టిసి అధికారులకు సూచించారు. ఇంకా వివిధ శాఖల అధజకారులతో అభివృద్ధి పనుల గురించి చర్చించారు. త్వరలోనే అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి తహశీల్దారు వరదరాజులు, ఈఓ జానకిరామ్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

## బిజెపి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న చంద్రశేఖర్

**మడకశిర జులై 09 ప్రభాతవార్త;**



బిజెపి నాయకులతో చంద్రశేఖర్

రాష్ట్రంలో బిజెపిని బలపరచ డానికి రాజమహేంద్రవరంలోని మంజీర టవర్స్‌లో జరిగిన సర్వసభ్యసమావేశంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన తరువాతరాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరీ అధ్యక్షతన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో బిజెపి భవిష్యత్తు కార్యచరణ మెంబర్ షిప్ నమోదు, బూత్ కమిటీలు, శక్తి కేంద్రాల బలోపేతం గురించి చర్చించారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో గెలిచిన ఎమ్మెల్యే, ఎంపీ మరియు కేంద్ర మంత్రులను ఘనంగా సత్కరించారని ఆయన తెలిపారు.

## గుడిసెలు తొలగించిన చోటే పట్టాలు ఇవ్వాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

**సోమందేపల్లి, జులై 9 ప్రభాతవార్త**



పేదలు వేసుకున్న గడిసెలను కూల్చి వేస్తున్న రెవెన్యూ, పోలీసు అధికారులు

మండల కేంద్రంలోని చింతతోపు సమీపంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 700లో సుమారు 8 నెలలుగా తాత్కాలిక గుడిసెలు వేసుకుని జీవిస్తూ గత నెల రోజుల నుంచి బాధజతులు సిమెంట్ ఇటుకలతో ఇండ్లు కట్టుకోవడం జరిగింది. సుమారుగా వంద మంది ఇల్లు లేని నిరుపేదలు ఒక కుటుంబం లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టుకుని ఇళ్లను కట్టుకుని



నిరసన వ్యక్తం చేస్తున్న గుడిసెలను వేసుకున్న పేదలు

జీవిస్తున్నారు. అయితే మంగళవారం తెల్లవారుజామున ఐదున్నర గంటల ప్రాంతంలో రెవెన్యూ, పోలీసు, పంచాయితీ సిబ్బంది వంద మ ంది అధికారులు పాల్గొని జెసిబిలు, ట్రాక్టర్లు తీసుకువచ్చి ఇళ్లను నేలమట్టం చేసి ఇటుకలు సంబంధిత వస్తువులను ఆ ప్రాంతం నుంచి బయటకు తోలేశారు. ఈ సందర్భంగా పేదలు కనీసం ఇటుకలు సంబంధిత వస్తువులను తీసుకువెళ్లడానికి సమయం ఇస్తే మేము తీసుకెళ్తామంటూ స్థానిక తహశీల్దారు అంజనాదేవి తదితర సంబంధిత సిబ్బందిని కాళ్లు పట్టుకొని అడిగినా కూడా బాధితుల మాట వినకుండా ముడి సరుకంతయు బయటకి తరలించారు. ఈ నేపథ్యంలో సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని బాధజతులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సోమందేపల్లి మండల కేంద్రంలో సర్వే నెంబర్ 700లో గత సంవత్సరం కాలంగా రూములు కట్టుకొని కాపురాలు ఉంటున్న నిరుపేదల గుడిసెలను ఇండ్లను రెవెన్యూ అధికారులు పోలీస్‌సిబ్బంది తెల్లవారుజామున సమయంలో తొలగించడాన్ని తీవ్రంగా ఖండించారు. బాధజతులతో కలిసి సోమందేపల్లి తహశీల్దారు కార్యాలయం ముందు వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. దౌర్జన్యంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం సరైంది కాదని అడ్డుకున్న సిపిఐ మండల కార్యదర్శి బాలస్వామి సహాయ కార్యదర్శి చాంద్ బాషా ఇతరులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ విషయంపై హై కోర్టును ఆశ్రయించినట్లు రెవెన్యూ, పోలీసు అధికారులు అత్యుత్సాహం చూపించారని పేదల పట్ల కనికరం లేకుండా మహిళలని చూడకుండా ఈడుచుకుంటూ వెళ్తూ అరెస్టు చేసి ఇండ్లను కూల్చడం దుర్మార్గమని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్, ఇస్మాయిల్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి చలపతి, సిపిఐ నాయకులు కమల్ బాషా, నౌషాద్, జిలాన్, గంగాధర్, జియా, చాంద్‌బాషా, శివ, బాబా, శీనా, షబ్బీర్, మహిళలు అంజినమ్మ, నూర్జహాన్, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పొట్టిపాడు గ్రామంలో ఆలయాల భూముల బహిరంగ వేలాలు

### -సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య

వజ్రకరూరు మండలంలోని పొట్టిపాడు గ్రామంలోని సుంకులమ్మ, ఈశ్వర, ఆంజినేయస్వామి, కాశీవిశ్వేశ్వరస్వామి, ఆలయాలకు చెందిన భూములను కౌలుకు ఇవ్వడానికిగాను ఈనెల 10వ తేదీన బుధవారం ఉదయం 11 గంటలకు సుంకలమ్మ దేవత ఆలయం ఆవరణంలో బహిరంగ వేలాలు నిర్వహించడం జరుగుతుందని వజ్రకరూరు సమూహ ఆలయాల కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ సర్వే నంబర్ 9లోని సుంకులమ్మ ఆలయానికి చెందిన 30.67 ఎకరాలు, సర్వే నంబర్ 23బిలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయానికి చెందిన 33.36 ఎకరాలు, సర్వే నంబర్ 22లోని ఈశ్వరస్వామి ఆలయానికి చెందిన 11.53 ఎకరాలు పైకి 19.19 ఎకరాలు, సర్వే నంబర్ 87లోని ఆంజనేయస్వామి ఆలయానికి చెందిన 18.90 ఎకరాలు పైకి 12.94 ఎకరాలను వేలం వేయడం జరుగుతుందన్నారు. 3 సంవత్సరాలు 2024-2025 నుండి 2026-2027 (11-07-2024 నుండి 31-03-2027 వరకు) బహిరంగ వేలం ద్వారా కౌలుకు ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలాల్లో పాల్గొనదలచినవారు 1,000 రూపాయలు డిపాజిట్ చెల్లించాలన్నారు. పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారు పాడిన పాల మొత్తంను చెల్లించి రసీదు పొందాల్సి ఉంటుందని పూర్తి మొత్తం చెల్లించకపోతే కట్టిన డిపాజిట్‌ను అపరాధ రుసుము కింద జమ చేసుకొని సదరు భూమిని మళ్లీ వెంటనే వేలం వేస్తామని ఈఓ అంగదాల క్రిష్ణయ్య వివరించారు.

## రాకెట్ల పీహెచ్‌సీలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్



గర్భవతులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి డాక్టర్ పావని

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**

మండల పరిధిలో ని రాకెట్ల గ్రామం లోగల పీహెచ్‌సీలో మంగళవారం ప్రధా నమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమం జరిగిం ది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పావని గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గర్భస్త దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ ఐరన్ పోలిక్ యాసిడ్, మాత్రలు, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. కిల్కరీ మొబైల్ అకాడమీ వారు ఫోన్ ద్వారా అందించే ఆరోగ్య విద్య సూచనలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడ, మగ పిల్లల మధ్య వ్యత్యాసాలు చూపరాదని, మగ పిల్లల మీద మోజుతో ఆడపిల్లల భ్రూణ హత్యలకు పాల్పడరాదని అలా ఎవరైనా అబార్షన్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కాన్పుల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని ఇక్కడ అన్ని సదుపాయాలు ఉన్నాయన్నారు. కాగా గర్భవతులు, పీహెచ్‌సీ సిబ్బంది 150 మందికి పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యండి.షఫీ భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాగరంగయ్య, ఎంఎల్‌హెచ్‌పీ నాగసురేఖ, భారతి, హిమబిందు, హెబ్సిబా, ఏఎన్ఎంలు లలిత, కోమల, చాముండేశ్వరి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## కొనకొండ్ల గ్రామంలో ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేయండి

### -అధికారులకు ఆదేశించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

### -సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్లు పరిశీలించిన టీడీపీ నాయకులు



కొనకొండ్ల గ్రామంలోని సత్యసాయి తాగునీటి సరఫరాకు చెందిన ఫిల్టర్ బెడ్లను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**



ఇక్కడి పరిస్థితులను మొబైల్ ఫోన్ ద్వారా ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు వివరిస్తున్న టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్

వజ్రకరూరు మండల పరిధి లోని కొనకొండ్ల గ్రామంలో నెల కొన్న తాగునీటి సమస్యను అది గమించడానికి గాను వెంటనే ప్రజలకు 5 ట్యాంకర్ల ద్వారా తా గు నీ టి ని సరఫరా చేయాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కొనకొండ్లలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి ఏర్పడి ప్రజలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్న క్రమంలో స్పందించిన టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేశ్వర్లు నాయకత్వంలోని నాయకుల బృందం మంగళవారం గ్రామంలోని సత్యసాయి తాగునీటి సరఫరాకు చెందిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్లు తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శర్మతో వాస్తవ పరిస్థితులపై వారు ఆరా తీశారు. ఈ సందర్భంగా నూతేటి వెంకటేష్ ఇక్కడి పరిస్థితులను ఫోన్ ద్వారా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు వివరించగా వెంటనే స్పందించిన మంత్రి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ఆదేశించారు. వచ్చే వేసవిలో ఎలాంటి నీటి ఎద్దడి ఏర్పడకుండా అందుబాటులోవున్న నీటి వనరులతో సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తి సామర్థ్యంతో నింపుకోవాలని, పాడైన ఫిల్టర్ బెడ్ల స్థానంలో కొత్త ఫిల్టర్ బెడ్లను నిర్మించడానికి అవసరమైన కార్యచరణ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో గ్రామంలో ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి సుధాకర్, క్లస్టర్ ఇంచార్జులు గోనుగుంట్ల నాగేంద్ర, మీసాల వన్నూరు స్వామి, యూనిట్ ఇంచార్జులు మోహన్‌రావు, యలమంచి నారాయణ స్వామి, దస్తగిరి, పెద్దన్న, వెంకటేష్, సర్పంచులు మనోహర్, సుదీప్, టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి సుధాకర్, నాయకులు మండి ఎర్రిస్వామి, రామస్వామి, మాబు, బాల, బాబు, మనోజ్, గుర్రప్ప, శర్మాన్, రాజేష్, వెంకటేష్, ధనుంజయ, విజయ్, లీలాధర్, సురేష్, లాలునాయక్ పాల్గొన్నారు.

## రేపు పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయంలో బహిరంగ వేలాలు

### -ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**



విలేఖరులతో మాట్లాడుతున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినర సింహస్వామి ఆలయంలో తలనీలాలు సేకరించుకొను, టెంకాయల విక్రయిం చుకొను, కొబ్బరి చిప్పలు సేకరించు కొను హక్కులకై ఈనెల 11వ తేదీన గురువారం ఉదయం నుంచి బహిరంగ వేలాలు నిర్వహించడం జరుగు తుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ వేలాలు ఏడాది కాలపరిమితి 13-08-24 నుండి 12-08-25 వరకు కలిగి ఉంటుందన్నారు. ఈ మూడు వేలాల్లో పాల్గొన దలచినవారు ఒక్కో వేలానికిగాను ముందుగా 1,00,000 రూపాయల చొప్పున డిపాజిట్‌ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంపాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుల ధరావత్తులను మాత్రమే పాట మొత్తమునకు జమచేసి మిగిలినవారి దరావత్తును వెనక్కు ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలంలో ఏ గ్రామస్థులవారైనా పాల్గొనవచ్చని, దేవస్థానానికి బకాయిలు ఉన్నవారు, ఇతర లావాదేవీలు ఉన్నవారు వేలంలో పాల్గొనరాదన్నారు. వేలాలను ఏ కారణం చేతనైనా వాయిదా వేయడానికి, రద్దు చేయడానికి ఆలయ అధికారులకు పూర్తి అధికారం ఉందన్నారు. వేలం ముగిసిన వెంటనే హెచ్చుపాటదారుడు పాట మొత్తములో సగభాగం చెల్లించి రశీదు పొందవలెనని, మిగిలిన మొత్తాన్ని వేలం పాడిన తేదీ నుండి నెల రోజులలోపు చెల్లించి రశీదు పొందాల్సి ఉంటుందన్నారు. అలా చెల్లించని వారి వేలంను రద్దు పరిచి తిరిగి వేలం వేయడం జరుగుతుందని చెల్లించిన మొత్తాన్ని అపరాదము కింద జమ చేసుకొనబడుతుందన్నారు. వేలంలో హిందూ మతస్తులు మాత్రమే పాల్గొనాలని, వేలములో పాడుకున్న పాటదారుడు మాత్రమే వేలంలో తెలిపిన వాటిని చూసుకోవాలని ఇతరులకు సబ్‌లీజుకు ఇవ్వరాదని ఎవరైనా సబ్ లీజుకు ఇచ్చినట్లు తెలిస్తే సదరు వ్యక్తి పాడిన పాటను రద్దుచేసి తిరిగి వేలం నిర్వహిస్తామని ఈఓ వివరించారు.

## డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవంపై అవగాహన ర్యాలీ

### -అంబేద్కర్ బాలికల గురుకులంలో విద్యార్థినులకు అవగాహన



డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం అవగాహన ర్యాలీ దృశ్యం

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**

డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. జూలై 1వ తేదీ నుండి ప్రారంభమైన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సీజినల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, బోదకాలు, మెదడువాపు వ్యాధులపై అవగాహన కల్పించే క్రమంలో ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం శివరామిరెడ్డి కాలనీలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ గురుకులంలో విద్యార్థినులకు పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత, దోమల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజినల్ వ్యాధులపై భక్తుల కోదండరామిరెడ్డి అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎల్లోజీ, వైద్యులు డాక్టర్ భరత్, డాక్టర్ ఇస్మాయిల్, ల్యాబ్ టెక్నీషియన్లు సాంబశివుడు, నాగవల్లి ఆశ, హెడ్ నర్సు శశిరేఖ, గురుకులం ప్రిన్సిపాల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్ల కోసం 15 మంది బళ్లారికు తరలింపు

### - ప్రత్యేక వాహనంలో తరలించిన లయన్స్‌క్లబ్

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**



ప్రత్యేక వాహనంలో బళ్లారికు పంపుతున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

కంటి ఆపరేషన్ల కోసం వివిధ కంటి సమస్యలతో బాధపడుతున్న 15 మందిని అపరేషన్ల కోసం ఉరవకొండ లయన్స్ క్లబ్ మంగళవారం కర్నాటక రాష్ట్రం బళ్లారిలోని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించింది. ఉరవకొండ క్లబ్ భవనంలోని కంటి పరీక్ష కేంద్రంలో జరిపిన కంటి పరీక్షల్లో అపరేషన్లు అవసరమైన 15 మందిని గుర్తించారు. ఈ క్రమంలోనే క్లబ్ వద్దనుండి వారిని ప్రత్యేక వాహనంలో బళ్లారికి తరలించారు. ఆపరేషన్ల అనంతరం వారిని సురక్షితంగా స్వగ్రామాలకు చేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యం.సి.జయకృష్ణ, కార్యదర్శి బి.నగేష్‌బాబు, సభ్యులు టి.గణేష్‌బాబు, జి.కె.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయ అటెండర్ వై.శేఖర్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి

**ఉరవకొండ, జూలై 9 ప్రభాతవార్త**



జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన వై.శేఖర్‌ను సన్మానిస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ బి.రాంమోహన్ సిబ్బంది

పట్టణంలోని ఏఎస్ డబ్ల్యూఓ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న వై.శేఖర్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించగా జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ చేశారు. మంగళవారం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎస్ డబ్ల్యూఓ కె.రాంమోహన్ జూనియర్ అసిస్టెంట్ వై.శేఖర్‌కు పదోన్నతి ఉత్తర్వులను అందజేసి శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించి వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓలు జగన్నాథ్, ఓబులయ్య, ధనుంజయ, రామలక్ష్మి, లక్ష్మినారాయణమ్మ, సుగుణ, ఈశ్వరమ్మ, విశ్రాంత హెచ్‌డబ్ల్యూఓ రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల అక్రమాలను నిగ్గుతీస్తాం

### -టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ

**గుత్తి, జూలై 9 ప్రభాతవార్త**



టిడిపి నేతలు మాట్లాడుతున్న దృశ్యం

గుంతకల్లు నియోజకవర్గంలో వైకాపా నాయకులు చేసిన భూకబ్జాలు, అక్రమాల గురించి శాఖాపరంగా దర్యాప్తు చేపట్టి వారి అక్రమాలను ప్రజల ముందు బహిర్గతపరుస్తామని టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా గుంతకల్లు వైకాపా మున్సిపల్ కౌన్సిలర్ సుంకప్ప ఇష్టానుసారం తనపై బురదచల్లే విధంగా మాట్లాడడం పట్ల ఆయన మండిపడ్డారు. గతాన్ని గుర్తులో వుంచుకని వ్యవహరించాలని హితవుపలికారు. పలుదఫాలుగా గుమ్మనూరు కుటుంబం నుండి లబ్ది పొందిన విషయాన్ని మరువరాదన్నారు. సినిమాల్లో అవకాశం కల్పిస్తామని ఓ యువతిని మభ్యపెట్టి ఆమె ఆత్మహత్యకు కారణదమయ్యాడని ఆరోపించారు. దోనిముక్కల రోడ్డులో ప్రభుత్వ స్థలాల కబ్జా వివరాల వాస్తవాలను బహిర్గతపరుస్తామన్నారు. వైకాపా నేతలు ఆచూతూచి మాట్లాడాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేసే రీతిన వైకాపా నేతలు వ్యవహరించరాదని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో జక్కలచెరువు ఎంపిటిసి నారాయణస్వామి, పట్టణ నాయకులు కుళ్లాయిచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## స్థాయికి మించి మాట్లాడితే ఖబడ్దార్

### - వార్డు మెంబర్‌గా కూడా గెలవలేని నీవా మాట్లాడేది

### - భూకబ్జాలు నిరూపిస్తే జిల్లా వదిలి వెళ్లిపోతా

### - గుమ్మనూరు నారాయణకు బహిరంగ సవాల్ విసిరిన వైకాపా పట్టణాధ్యక్షులు సుంకప్ప



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

**గుంతకల్లు, జూలై 9 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే గుమ్మ నూరు జయరాం సోదరుడు, ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ స్థాయికి మించి మాట్లాడితే ఖబడ్దార్ అని వైకాపా పట్టణాధ్యక్షులు, కౌన్సిలర్ సుంకప్ప మండిపడ్డారు. మంగళవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన సొంత గ్రామమైన గుమ్మనూరులో వార్డు మెంబర్‌గా గెలవలేని నీవా నా గురించి మాట్లాడేదని దుయ్యబట్టారు. దమ్ముంటే ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి గెలిచి చూపించాలన్నారు. ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా, రెండుమార్లు కౌన్సిలర్‌గా గెలిచిన స్థాయి తనదన్నారు. పదే పదే భూకబ్జాల గురించి మాట్లాడుతున్నారని కబ్జాలు చేసి బ్రతకాల్సిన కర్మ తనకు పట్టలేదన్నారు. తాను కబ్జాలకు పాల్పడినట్లు నిరూపిస్తే జిల్లా వదిలి వెళ్లిపోతానన్నారు. దోనముక్కలరోడ్డు ప్రాంతంలో తన సొంత భూమిని దేవాలయాలకు దానం చేసినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అంతకుముందు మాజీ మున్సిపల్‌చైర్మన్లు రామలింగప్ప, జింకల రామాంజినేయులు, నాయకులు పాటిల్ జయరామిరెడ్డి మాట్లాడుతూ అనవసరపు ఆరోపణలు మాని ఆధారాలు వుంటే చూపించాలన్నారు. గత 40 ఏళ్లుగా ఎంతో మంది ఎమ్మెల్యేలు చేశారని ఎవరూ కూడా ఇలాంటి వ్యక్తిగత విషయాలకు వెళ్లలేదన్నారు. ప్రశాంతంగా వున్న పట్టణంలో గొడవలు సృష్టించరాదని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో మాజీమార్కెట్‌యార్డుచైర్మన్ ఎస్‌వీఆర్ మోహన్, కౌన్సిలర్లు లింగప్ప, సుమో బాష, కసాపురం సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుల సంబరాలు

**అమరాపురం, జులై 9 ప్రభాతవార్త**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో పాటు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో మండలంలోని తమ్మడేపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, మాజీ ఎంపిటిసి చంద్రప్ప, మాజీ సర్పంచు విశ్వేశ్వర, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, యువనాయకుడు మంజునాథ్, నాగభూషణ, మాజీ ఎంపిటిసి లింగరాజు, నరసింహమూర్తి, పంచాయతీ టిడిపి కన్వీనర్ హనుమంతరాయ, స్టూడియో హనుమంతు, బూత్ కన్వీనర్ కాంతరాజు, మారుతి, బెంగుళూరు కృష్ణమూర్తి, టిజిఎం నారాయణప్ప, కె.సిద్దప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

03ATP09_03ATP09.qxd 09-07-2024 PM 10:16 Page 1



## కాలవ శ్రీనివాసులుకు అభినందనలు తెలిపిన లక్ష్మి ప్రసాద్



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు పుష్ప గుచ్చాలు అందజేస్తున్న లక్ష్మి ప్రసాద్

**అనంతపురం అర్బన్, జులై 9 ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో అనంతపురం జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గం నుంచి ఎన్డీయే కూటమి తరుపున ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన కాలవ శ్రీనివాసులుకు డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం.లక్ష్మి ప్రసాద్ అభినందనలు తెలిపారు. సోమవారం అనంతపురం నగరంలోని కాలవ శ్రీనివాసులు నివాసంలో కలిసి పూల మొక్క అందించి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని కోరారు. గతంలో పార్లమెంట్ సభ్యులుగా, మంత్రిగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. అనంతపురం జిల్లా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు.

## శ్రీచైతన్యలో గ్రీన్ ఇండియా మిషన్



ర్యాలీని ప్రారంభిస్తున్న ఏజిఎం తదితరులు

**అనంతపురం న్యూటౌన్, జులై 9 ప్రభాతవార్త**

స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో గల శ్రీ చైతన్య రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణంలో గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజిఎం సుబ్బారెడ్డి జెండా ఊపి ర్యాలీని ముందుకు నడిపించారు. విద్యార్థులను ఉద్దేశించి చెట్లే జగతికి మూలాధారం, చెట్లే మన మనుగడకు ఆధారం, చెట్లు లేని బ్రతుకే లేదని తెలుపుతూ వాతావరణం సమతుల్యంగా ఉండటానికి ప్రతి ఒక్కరు తప్పక చెట్లను నాటాలని పలికారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా ఒకనాటి రాయలసీమ, నేడు రాళ్ల సీమగా మారుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి చెట్లను నరకకుండా ఉన్నట్లైయితే నాడు రాయలసీమ, నేడు రాళ్ల సీమ రేపు హరిత సీమ చూడవచ్చునని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సమీనా ఖాన్, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ సత్యనారాయణ, చంద్రమోహన్, ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం గావించారు.

## ఆర్‌జెడికి శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలిజేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, జులై 9 ప్రభాతవార్త**

విద్యాశాఖ కడప ఆర్జెడిగా బాధ్యత స్వీకరించిన కె.శ్యామ్యూల్‌ను మంగళవారం తన కార్యాలయంలో ఎంఈఓ-2 సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా ఎంఈఓ-2లు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జెడి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు లింగానాయక్, జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, గురుప్రసాద్, ఓబుళపతి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కంపచెట్లు తొలగించిన జనసైనికులు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, జులై 9 ప్రభాతవార్త**



జెసిబితో కంపచెట్లు తొలగిస్తున్న జనసేన నాయకులు

రాప్తాడు మండల కేంద్రానికి అతి సమీపంలో వున్న ఎం.బండమీదపల్లి గ్రామం నుండి వరిమడుగు, పాలబావి గ్రామాలకు వెళ్లే దారికి ఇరువైపులా వీలులేకుండా మొత్తం కంపచెట్లు ఏపుగా పెరిగిపోయాయి. పరిస్థితి గమనించిన రాప్తాడు మండల జనసేన నాయకులు ఎల్.సుబ్రమణ్యం, పవన్, డి.లక్ష్మన్న, వై.లక్ష్మినారాయణలు కలిసి సొంత డబ్బుతో జెసిబి ఏర్పాటు చేసి జంగిల్ క్లియరెన్స్ చేశారు. ఎంతోకాలంగా రోడ్డు సమస్య గురించి స్థాని నాయకులకు విన్నవించినప్పటికి వారు పట్టించుకోకపోవడంతో స్పందించిన జనసేన నాయకులు సొంత ఖర్చుతో గ్రామరోడ్డుకు ఇరువైపులా వున్న కంపచెట్లను తొలగించడం పట్ల పలువురు గ్రామస్తులు, విద్యార్థులు జనసేన నాయకులను అభినందిస్తున్నారు.

## ఘనంగా ఏబివిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కార్యక్రమంలో పాల్గొన్న ఏబివిపి నాయకులు

**తాడిపత్రిఅర్బన్, జులై 9 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని స్థానిక కార్యాలయంలో మంగళవారం ఏబివిపి 76వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏబివిపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా తాడిపత్రి భాగ్ కన్వీనర్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటగా ఏబివిపి 1948లో అనధికారికంగా ప్రారంభమై 1949 జూలై 9న అధికారికంగా రిజిస్టర్ అయి ఢిల్లీలో కేవలం 5 మంది విద్యార్థులతో ప్రారంభమై నేడు 55 లక్షల మంది విద్యార్థులకుపైగా సభత్వం పొంది దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందన్నారు. ఏబివిపి అన్ని విద్యార్థి సంఘాల మాదిరిగా కేవలం విద్యారంగ సమస్యలపై పోరాటం మాత్రమే కాకుండా విద్యార్థుల్లో జ్ఞానం, శీలం, ఏకత నింపుతూ నేషన్ ఫస్ట్ సెల్ఫ్ నెక్స్ట్ అంటూ జాతీయ భావాలను, దేశభక్తిని పెంపిందిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏబివిపి అన్నారు. అంతేకాకుండా సాధారణ నాయకులను దేశానికి అవసరమయ్యే అనేకమైన అసాధారణ నాయకులుగా తీర్చిదిద్ది దేశానికి అందించిన ఏకైకన విద్యార్థి సంఘం ఏబివిపి ఒక్కటేనని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, సాయికార్తీక్, దేవేంద్ర, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కాలువను శుభ్రం చేయించిన టిడిపి నేతలు

**కళ్యాణదుర్గం టౌన్, జులై 9 ప్రభాతవార్త**



కాలువను శుభ్రం చేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని స్థానిక రాచప్పకుంట రఘువీరా పాఠశాలలో మురికి కాలువను ఎవ్వరు పట్టించుకోకపోవడంతో కాలువలో చెత్తా చెదారం నిండిపోయి తీవ్ర దుర్గంధం వెదజల్లుతున్నందున పాఠశాలలోని విద్యార్థులు ఆ దారి గుండా వెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతుండటం గమనించిన తెలుగుదేశం పార్టీ 19వ వార్డు అధ్యక్షుడు మహేష్, దగ్గరుండి మున్సిపల్ కార్మికులతో కాలువను శుభ్రం చేయించారు. మహేష్‌తోపాటు శ్రీరామ్, మల్లికార్జున, మహానంద దగ్గర ఉండి పర్యవేక్షించారు.

## హైరిస్క్ ప్రెగ్నెన్సి గర్బవతులకు వైద్యపరిక్షలు నిర్వహించిన డాక్టర్

**బ్రహ్మసముద్రం జూలై 09 ప్రభాతవార్త,**



వైద్యపరిక్షలు చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని ప్రజావైద్య శాలలో మంగళవారం డాక్టర్ రాజేష్‌కు మార్ హైరిస్క్ ప్రెగ్నెన్సి గర్బవతులకు వైద్యరిక్షలు నిర్వహించారు. గర్బవతు లకు హైరిస్క్ ప్రెగ్నెన్సి వలన జరిగే నష్టాలను వివరించారు ప్రతి ఒక్కరు గర్బవతులకు బీపి తప్పనిసరిగా నార్‌మల్‌గా వుండాలని లేదంటే కాన్పు సమయంలో తల్లీబిడ్డకు హాని కలిగే అవకాశంవుందని తెలిపారు. గర్బవతులు షుగర్, బీపి, హిమోగ్లోబిన్ నర్‌మల్‌గా వుడేలా చూసుకోవాలని తెలిపారు. అనంతరం గర్బవతులకు వైద్యపరిక్షలు నిర్వహించి వారికి తగిన మందులు అందించారు. ప్రతి ఒక్కరూ రెగ్యులర్‌గా చెకప్ చేసుకోవాలని అన్నారు. గ్రామాలలో అశావర్కర్ గర్బవతులకు బీపి, షుగర్, హిమోగ్లోబిన్ చెక్ చేయాలని అన్నారు.

## పట్టపగలే బంగారం చోరీ

**చిలమత్తూరు, జూలై 9 ప్రభాతవార్త**

పట్టపగలే ఇంటిలోని బంగారం చోరీ చేసిన ఘటన మంగళవారం మండలంలోని మరవకొత్తపల్లి గ్రామంలోని బిసి కాలనీలో చోటు చేసుకుంది. గ్రామంలోని బిసి కాలనీలో నివాసం వుంటున్న శంకర్‌రెడ్డి తన ఇంటిలో బంగారం చోరీ అయిందని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. చోరీ ఎలా జరిగింది, ఎవరు చేశారు, ఎంత మేరకు బంగారం అపహరించారు, చోరికి పాల్పడిన వారి ఆనవాళ్లు సంబంధిత పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తేలనుంది.

## గ్యాస్ ఈకేవైసీకి డబ్బులు వసూలు చేయడం విడ్డూరంగా ఉంది....

- బిజెపి అసెంబ్లీ కన్వీనర్ హిరోజి రావు....
- బొమ్మనహాళ్ జనసేన కన్వీనర్ సికిందర్....



కణేకల్లు గ్యాస్ ఏజెంట్ దగ్గర క్యూలో నిలిచిఉన్న మహిళలు

**కణేకల్లు, జూలై 09 ప్రభాతవార్త:**

ఎన్డీఏ కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఆ సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తామని తెలిపింది. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరిది ఈకేవైసీ తీసుకోవాలని ఆదేశించడంతో ఇదే అదునుగా చేసుకొని కొంతమంది డెలివరీ వ్యక్తులు వినియోగదారు దగ్గర నుండి 30రూపాయలు ఈకేవైసీ వసూలు చేయడం ఏమిటని బొమ్మనహాళ్ జనసేన పార్టీ కన్వీనర్ సికిందర్, మహమ్మద్ ఇబ్రహీం మరియు బిజెపి పార్టీ రాయదుర్గం కన్వీనర్ హీరోజీరావు చరవాని ద్వారా తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కణేకల్లుకు సంబంధించిన ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డెలవరీ వ్యక్తులు ఉంతకల్లు గ్రామం నందు గ్యాస్ వినియోగదారుల దగ్గర నుండి ఈకేవైసి వేయించుకొని 30రూపాయలు వసూలు చేస్తున్నారని దీని ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఏజెన్సీ వారే ప్రతి ఇంటికి వచ్చి ఉచితంగా ఈకేవైసీ తీసుకోవాలని దీనికి డబ్బులు వసూలు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. 30రూపాయలు లెక్కన డబ్బులు వసూలు చేస్తే వినియోగదారు దగ్గర నుండి లక్షల్లో డబ్బు వసూలు చేసినట్లు అవుతుందని తెలిపారు. బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు గ్రామంలో ఈకేవైసీకి డబ్బులు వసూలు చేస్తుడడంతో జనసేన పార్టీ కన్వీనర్ సికిందర్, మహమ్మద్ ఇబ్రహీం, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ హిరోజీరావు అడ్డుకున్నట్లు వారు తెలిపారు. ఏజెన్సీ వారికి ఇది తెలుసోలేదో తెలియదు కానీ డబ్బులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. దీనిపై అధికారులు కూడా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. కణేకల్లు గ్యాస్ ఆఫీస్ ముందు ఎంతో మంది మహిళలు చంటి బిడ్డల సైతం సంకలో పెట్టుకొని గంటల తరబడి క్యూలైన్‌లో ఎండకు నిలబడి ఈకేవైసి చేస్తుడటం ఏమంటున్నారు. ఏజెన్సీ వారే ఆ గ్రామాలకు వెళ్లినప్పుడు వారి దగ్గర ఈకేవైసీ తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు బాబు వివరణ....** మా ఏజెన్సీకి సంబంధించిన వారు ఎవరూ డబ్బులు వసూలు చేయడం లేదని, మా వాళ్లు ఎవరైనా అలా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

## అధ్యాపకులు శేషారెడ్డి పదవీ విరమణ సన్మాన సభ



శేషారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు..

**కణేకల్లు, జూలై 09 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని రామ్‌నగర్ శేషారెడ్డి ప్రధానోపాధ్యాయులు తన స్వగృహమునందు మంగళవారం పదవి విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈసన్మానసభలో పోలవరం శేషారెడ్డినిఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఖజానా ఉద్యోగుల సంఘ కార్యనిర్వాహక కార్యదర్శి, కణేకలున్ల ఎన్జీఓ సంఘం అధ్యక్షులు చల్లా కిషోర్‌చౌదరి, ఎంపిడిఓ గూడెన్నలు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులఉ శేషారెడ్డి తన పదవీకాలంలో తన తోటి ఉపాధ్యాయులకు విద్యార్థులతో ఎంతగానో కలిసి ఒక స్నేహితుడుగా ఉంటూ విద్యార్థులోన్ల మనోధైర్యం నింపి వారి అభివృద్ధికి ఎంతగానో తొడ్పడ్డాడని కొనియాడారు. తన తోటి సహచర ఉద్యోగులకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుంటూ వారికి అండగా నిలిచేవాడన్నారు. పదవీ విరమణ సర్వసాధారణమే మా నుంచి నువ్వు ఉద్యోగరిత్యా విడిపోతున్నవే తప్ప మా గుండెల్లో స్థిరస్థాయిగా మేము ఉన్నంతవరకు ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హనుమంతప్ప, కణేకల్లు పలువురు రాకీయ నాయకులు, అధికారులు, పెద్దలు పాల్గొని శేషారెడ్డికి అభినందనలు తెలిపారు.

## వలసల నివారణే లక్ష్యంగా పనులు కల్పించాలి

- క్షేత్రసహాయకులకు నియామకపు ఉత్తర్వులు అందచేసిన టిడిపి నాయకులు



ఏఓకు నూతన ఎఫ్ఏల జాబితాను అందచేస్తున్న నాయకులు

**ఓబుళదేవరచెరువు, జూలై 9, ప్రభాతవార్త**

జీవనోపాధికి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా విరివిగా ఉపాధి పనులు కల్పించి వలసల నివారణే లక్ష్యంగా క్షేత్రసహాయకులు పనిచేయాలని టిడిపి మండల పార్టీ కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి పేర్కొన్నారు. కొత్తగా నియమితులైన క్షేత్రసహాయకుల నియామకపు ఉత్తర్వులను సోమవారం టిడిపి నాయకులతో కలసి ఎంపిడిఓ కార్యాలయంలో ఏఓ పూలరెడ్డెప్ప, ఈఓఆర్డీ రాజశేఖర్‌లకు అందచేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ వర్గాలకు 90 శాతం మందికి క్షేత్రసహాయకులు అవకాశం కల్పించారన్నారు. మాపై విశ్వాసం ఉంచి క్షేత్రసహాయకులుగా నియమించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డికి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డికి సహకరించిన నాయకులకు వారు ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శంకర్‌రెడ్డి, రేణుకా బాయి, ఎంపీటిసి శ్రీనివాసులు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి అంజినప్ప, తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్, పార్లమెంట్ ఎస్సీ సెల్ బడిశం రామాంజినేయులు, నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి ఆంజనేయులు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాను, చౌట కిష్టప్ప, బోనాల రామాంజినేయులు, డ్రిప్పు నాగరాజు, బోనాల రామక్రిష్ణ, మాజీ డీలర్ గ ంగాద్రి, కొండే ఈశ్వరయ్య, జయచంద్రారెడ్డి, వార్డు సభ్యుడు ఆంజనేయులుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైన హరీష్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్

**కదిరి, జులై 9 ప్రభాతవార్త**

కదిరి రూరల్ పరిధిలోని ఎరుకల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీస్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ యం.యస్.కిరణ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బుక్కపట్నం మ ండల కేంద్రంలోని శ్రీ సత్యసాయి బాలుర పాఠశాలలో ఉమ్మడి అనంతపురం జిల్లా షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక జరిగింద న్నారు. ఈ ఎంపికకు ఉమ్మడి జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా, తమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు నెలలో గుంటూరులో జరగబోయే రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొంటారని వివరించారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన 9వ తరగతి సి.సాయి గణేష్, పి.నవీన్‌లను ప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఖాదర్ వలీ, ప్రసన్నకుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భవతులకు భోజన సౌకర్యం



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, జూలై 9 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్యపరీక్షలకు వచ్చిన గర్భవతులకు మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అరవింద నారాయణరెడ్డి సహకారంతో భోజనసౌకర్యాన్ని కల్పించారు. ప్రతి నెలా 9వతేదీన నిర్వహించే వైద్యపరీక్షలకు హాజరైన గర్భవతులకు పౌష్టికాహార భోజనంతో పాటు విటమిన్ సిరప్ అందచేయడం జరుగుతోందని నిర్వాహకులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దాత అరవింద నారాయణరెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సంజీవరెడ్డి, అనురాధ, లయన్స్‌క్లబ్ సభ్యులు నాగేశ్వర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మి, ఆసుపత్రి వైద్యులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో గర్భవతులకు అన్నదానం



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, జూలై 9 ప్రభాతవార్త**

మండలంలోని యాడికి, రాయలచెరువు ప్రభుత్వ వైద్యశాలల్లో మంగళవారం పారిశ్రామికవేత్తలు సివి రమణారెడ్డి, రంజిత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్లు శ్రీరామ్, అప్పయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు 100 మంది గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పోషకాహారం యొక్క ఆవశ్యకతను, జాగ్రత్తలను వివరించారు. యాడికి ప్రభుత్వ వైద్యశాలలో దాతలు సివిఆర్ డెవలప్‌మెంట్ సొసైటీ సివి రమణారెడ్డి, రాయలచెరువులో ఏఐజి ఆసుపత్రి హైదరాబాద్ డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, రాయలచెరువు ప్రభుత్వ వైద్యశాలలో పారిశ్రామికవేత్త రంజిత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది జుబేదా, ప్రసాద్‌గౌడ్, వెంకటలక్ష్మి, షబ్బీర్, సుమతీదేవి, సాయిలత, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆవార్డీ ఉపాధ్యాయులకు న్యాయం చేయండి

**తాడిపత్రిఅర్బన్, జూలై 9 ప్రభాతవార్త**

ఆవార్డీ ఉపాధ్యాయులకు ప్రభుత్వం న్యాయం చేయాలని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కాశీభట్ల సత్యనారాయణమూర్తి కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జాతీయ, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉపాధ్యాయులకు ఒక సంవత్సరం అదనంగా సేవా కాలం పొడిగిస్తూ ప్రభుత్వం జిఓ నెంబర్ 101 విడుదల చేస్తూ అవార్డీ ఉపాధ్యాయులకు సమాజంలో సమున్నత స్థాయిని కల్పించిందన్నారు. 2019లో ఆవార్డీ ఉపాధ్యాయులకు తగిన అర్హత, అవకాశము వున్నప్పటికి తదుపరి వచ్చిన ప్రభుత్వం సదరు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోకుండా నిర్బంధ పదవీవిరమణ చేయించారని ఇది చాలా దారుణమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పై ఉత్తర్వులను పునఃపరిశీలించి ఆవార్డీ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

**పుట్లూరు, జూలై 9 ప్రభాతవార్త**

మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన బాయినేని ఆంజనేయులు (78) అనే వృద్ధుడు అనారోగ్యం కారణంగా గత రెండు రోజుల క్రితం పురుగులమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం అనంతపురంకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కుమారుడు బాయినేని నాగభూషణం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఐటి శాఖ మంత్రిని కలసిన కార్యనిర్వహక కార్యదర్శి

**బుక్కరాయసముద్రం జూలై 9 ప్రభాతవార్త**



ఐటి శాఖ మంత్రిని కలసిన రామలింగారెడ్డి

రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను ఉండవల్లి నివాసంలో మంగళవారం టీడీపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కాటప్పగారి రామ లింగారెడ్డి, శిద్దరాంపురం గ్రామం, బుక్కరాయ సముద్రం మండలం. నారాలోకేష్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం శింగనమల నియోజకవర్గం ప్రస్తుత పరిస్థితులపై చర్చించిన నారాలోకేష్.

## వ్యవసాయ పనులలో బిజీబిజీగా రాచానపల్లి సర్పంచ్ అంజినేయులు యాదవ్



వ్యవసాయ పనులలో నిమగ్నమైన రాచానపల్లి సర్పంచ్ అంజినేయులు యాదవ్

**అనంతపురం రూరల్, జూలై09 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ సర్పంచ్ అంజినేయులు యాదవ్ వ్యవసాయ పనులలో బిజీబిజీ ఉంటు దాదాపుగా 16 ఎకరాల పొలం ఇతరులతో గుత్తాకు తీసుకుని ఆ పొలంలో విధంగా పంటలు వేయడానికి యంత్రాలతో పనులు చేయించుకుంటు నిమగ్నం కావడం జరుగుతుంది. 2021లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఆయన వైసిపి మద్దతూతో గ్రామ సర్పంచ్‌గా దాదాపు 1100 మెజార్టీతో టిడిపి అభ్యర్థిపై గెలుపొందడం జరిగింది. గ్రామ సర్పంచ్‌గా గెలిచినప్పటీ నుంచి 2024 ఏప్రిల్ వరకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహయ సహకారాలతో గ్రామంతో పాటు సిండికేట్‌నగర్, వివిధ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడంతో పాటు సిండికేట్‌నగర్, బిఎన్ఆర్ కాలనీలో వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచితంగా శుద్దమైన మంచినీరు అందించడం జరుగుతుంది. మొన్న జరిగిన ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడంతో వైసిపి మద్దతు గెలిచిన సర్పంచ్ కావడంతో ఆయన గ్రామంలో ఏ పనులు చేయాలి అన్న టిడిపి నాయకులు అనుమతితో చేయాలి కనుక గ్రామంలోని అందరితో మంచిగా ఉండాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తు వ్యవసాయ పనులు చేసుకుంటు బిజీబిజీగా ఉండడం జరుగుతుందని సర్పంచ్ అంజినేయులు యాదవ్ తెలిపారు.

## ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాలి



సభలో మాట్లాడుతున్న డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

**పామిడి, జులై 09 ప్రభాతవార్త**

ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని ప్రభుత్వ ఆయూస్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్‌క్లబ్ పామిడి వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ వారు మంగళవారం ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు మాట్లాడుతూ పేదరికాన్ని పారద్రోలటమే లయన్స్‌క్లబ్ లక్ష్యం అన్నారు. కంటిచూపు బాగుంటేనే అందరూ వారి వారి పనులను విజయవంతంగా చేసుకోగలరని చూపు లేకుంటే జీవితం అంధకారమేనని అని తెలియజేశారు. లయన్స్‌క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ విరుపాక్షిరెడ్డి, జిల్లా ఛైర్‌పర్సన్ డాక్టర్ రొఖియాబేగం, జిలాన్ మాట్లాడుతూ ఆరోగ్యం పరంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతూ తోటివారిని సేవా దృక్పదం వైపుగా నడిపిస్తున్నామని తెలియజేస్తూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకుంటూ లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాల్లో బాగస్వాముల కావాలని కోరారు. శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ సాహెల్ మాట్లాడుతూ మానవ జీవిత గమ్యానికి కంటిచూపే మార్గాన్ని చూపిస్తుందని అందువల్ల కళ్ళను నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం డాక్టర్ సాహెల్ కంటిచూపు మందగించిన 250 మందికి పరీక్షలు చేపట్టి వారిలో 123 మందిని వారిని ఆపరేషన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షలను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలతో శ్రీ వాసవి కళ్యాణ మండపం కిటకిటలాడగా ఉచిత కంటి మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అద్యక్షులు డాక్టర్ శాంతిప్రియ, డాక్టర్ మురలీకృష్ణ, ఉపాధ్యక్షులు జయరామ్‌రావు, కోశాధికారి షేక్షావలి, డైరెక్టర్లు సుహాన్‌కుమార్, పత్రా శ్రీనివాసులు, కిరణ్, గంగశేఖర్, శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ శివకుమార్, ఆర్యవైశ్య సంఘం గౌరవాద్యక్షులు బి.వి.రత్నమయ్య, అద్యక్షులు ఉపేంద్ర, ఉపాధ్యక్షులు శివప్రసాద్, నల్లయ్య, శంకర కంటి, లక్ష్మి ఆసుపత్రి సిబ్బంది పాల్గొనా న్నరు.

## కక్కలపల్లి కాలనీ ఇన్‌చార్జ్ పంచాయితీ కార్యదర్శిగా పి.సర్దార్‌వలి

**అనంతపురం రూరల్, జూలై09 ప్రభాతవార్త:**



సర్దార్‌వలి

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ ఇన్‌చార్జ్ పంచాయితీ కార్యదర్శిగా గ్రేడ్3 అధికారిగా ఆలమూరు గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న పి.సర్దార్‌వలిని నియమిస్తు అధికారులు ఉత్తర్వులు జారి చేశారు. ఇక్కడ పనిచేసే ఇన్‌చార్జ్ కార్యదర్శి సెలవులో వెళ్లడంతో కక్కలపల్లి కాలనీ పంచాయితీలో పంచాయితీ కార్యదర్శి లేకపోతే అనేక పనులకు అటంకం ఏర్పాడుతుంద అనే కారణంతో గ్రామంలోని ప్రజలు ఎవరు కార్యదర్శి లేక ఇబ్బందులు పడకుడదానే ఉద్దేశ్యంతో అదే విధంగా గ్రామ అభివృద్దికి ఎటువంటీ ఇబ్బందులు కలగకుడదాని అధికారులు ఇన్‌చార్జ్ కార్యదర్శిగా పి.సర్దార్‌వలిని నియమిస్తు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

## 21న బ్రాహ్మణ మెగా వివాహ పరిచయ వేదిక

**అనంతపురం, జులై 9 ప్రభాతవార్త బ్యూరో**

ఎఫ్ఓబిఎంఐఎస్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో అనంతపురం బ్రాహ్మణ సంఘ సమైక్య వారి నిర్వహణలో ఈ నెల 21న అనంతపురంలో లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రాహ్మణ వివాహపరిచయ వేదిక నిర్వహించనున్నట్లు ఆ సంస్థ సెక్రెటరీ కిరణ్, మాచిరాజులు ఒక ప్రకటనలో తెలియజేశారు. మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు నమోదు చేసిన పరిచయ వేదిక పుస్తకము, 02-08-2024లోపు మీ అడ్రస్‌కు పంపడం జరుగుతుందని అందులో పేర్కొన్నారు. ఇతర వివరాలకు 949406790, 9394067590లో సంప్రదించాలని కోరారు.

# ఇంజినీరింగ్ శాఖలలోనికి విలీనం చేయడమే సచివాలయ ఇంజినీర్ల ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**శింగనమల, జులై 9 ప్రభాతవార్త**

ఇంజినీరింగ్ శాఖల్లోకి విలీనంచేయడమే సచివాలయ ఇంజినీర్ల ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా అని మండలవ్యాప్తంగా పని చేస్తున్న సచివాలయ ఇంజినీర్లు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి విన్నవించారు. మంగళవారం వారు జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో శింగనమల నియోజకవర్గ సచివాలయ ఇంజినీర్ల సంఘం వారి సమస్యలను వినతిపత్రం రూపంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అన్ని ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్లకు అన్ని రకమైన పనులకు తమను ఉపయోగిస్తున్నప్పటికీ తమకు సరైన గుర్తింపు రాకపోవడంతోపాటు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నామని తెలపారు. అలాగే రాష్ట్రం మొత్తం మీద ఉన్న ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పంచాయితీ శాఖల్లో మాత్రమే పని చేసేలాగా అయితే వారి జీవితంలో ఎటువంటి పదోన్నతి అవకాశం లేకుండా వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయని, చాలా ఇబ్బందికరంగా ఉంటాయని తెలిపారు. కావున వీరు అన్ని రకాల ఇంజినీరింగ్ పనుల శాఖల్లో ఐదు సంవత్సరాల అనుభవం సాధించారు. పంచాయితీ రాజ్ గ్రామీణ నీటి పారుదల, గ్రామీణ నీటి సరఫరా, ఇరిగేషన్, పిఐయు, ఆర్ అండ్ బి వంటి శాఖలలో తమను డిపార్ట్‌మెంటలైజేషన్ చేయగలిగితే తమ భవిష్యత్తు పదోన్నతికి అవకాశం ఉంటుందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు.



సచివాలయ ఇంజినీర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## నేడు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ధర్మవరం రాక



వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్

**ధర్మవరం రూరల్, జులై 9 ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యదర్శి ధర్మవరం శాసనసభ్యులు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ బుధవారం జిల్లాకు రానున్నట్లు ఆ పార్టీ వర్గాలుమంగళవారం తెలిపారు. బుధవారం ఉదయం 6:15 గంటలకు అనంతపురం ఆర్టిసి బస్టాండ్‌లో నూతన సూపర్ లగ్జరీ బస్సును మంత్రి ప్రారంభించనున్నారు. అనంతరం మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్‌లో పాల్గొని నియోజకవర్గ సమస్యలపై అభివృద్ధిపై నాయకులతో అధికారులతో కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

# ప్రభుత్వ స్థలాల కబ్జాపై ఎమ్మెల్యే దగ్గుపాటి సీరియస్

- వెంటనే నోటీసులు ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- ఎన్టీఆర్ మార్గ్, సెంట్రల్ పార్కును పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- త్వరలోనే ఎన్టీఆర్ మార్గ్ రహదారికి పరిష్కారం చూపిస్తాం





కబ్జాకు గురైన స్థలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్



మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్

**అనంతపురం అర్బన్, జులై 9 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో ప్రభుత్వ స్థలాల కబ్జాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సీరియస్ అయ్యారు. మంగళవారం ఉదయం నగరంలోని ఎన్టీఆర్ మార్గ్ రోడ్డు, సెంట్రల్ పార్క్ స్థలాన్ని ఆయన స్థానిక టిడిపి నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్టీఆర్ మార్గ్‌లో సుమారు 15ఏళ్లుగా ఉన్న సమస్యలపై ఆరాతీశారు. స్థలం యాజమానులతో మాట్లాడారు. అలాగే సెంట్రల్‌పార్క్ స్థలం మ్యాప్ పరిశీలించారు. గతంలో ఎంత ఉంది.. ఇప్పుడు ఎంత మేర స్థలం కబ్జాకు గురైందన్నది తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. గతంలో 7 ఎకరాల వరకు సెంట్రల్ పార్క్ స్థలంలో 3 ఎకరాలు కబ్జాకు గురైందన్నారు. ఇందులో వైసీపీ నాయకుల ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోందని, ఇక్కడ ఎవరు కబ్జా చేసినా ఉపేక్షించమన్నారు. వెంటనే నోటీసులు, ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ విభ్యాగానికి ఆదేశాలు ఇచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీ, రాష్ట్ర కార్యదర్శిలు బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళీ, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేష్, టిఎన్టఇయుసి జిల్లా అధ్యక్షుడు పోతల లక్ష్మి నరసింహులు, నగర అధ్యక్షుడు మారుతి కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ముక్తియార్, కార్పోరేటర్ బాబాఫక్రుద్దీన్, మాజీ కార్పోరేటర్లు గుర్రం నాగభూషణం, సరిపూటి రమణ, పావురాల శేఖర్, రంగాచారి, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మినరసింహా, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కృష్ణకుమార్, టిడిపి నాయకులు కాయగూరల శ్రీధర్, సుంకన్న, కుళ్లాయప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవ అభినందనీయం : జెఎల్ మురళి**

ఎమ్మెల్యే అయిన తర్వాత దగ్గుపాటి ప్రసాద్ మా ప్రాంతానికి రావడం సంతోషంగాఉందని టౌన్‌బ్యాంకు చైర్మన్ జెఎల్.మురళీ అన్నారు. ఎన్టీఆర్ మార్గ్‌తోపాటు వేణుగోపాల్ నగర్‌లో బస్టాండ్‌కు వెళ్లే మార్గాల్లో స్థల వివాదం, గత కొన్నేళ్లుగా ఉందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి యజమానులతో మాట్లాడి వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారం అయతే పాతూరులో ట్రాఫిక్‌కి ఇబ్బంది ఉండదని, అలాగే బస్టాండ్‌కు నేరుగా వాహనాలు వెళ్లవచ్చున్నారు. మరోవైపు స్థలాల కబ్జాలపై కూడా ఎమ్మెల్యే దగ్గు పాటి ప్రసాద్ చర్యలు ఆదేశించడం హర్షించ దగ్గ పరిణామం అన్నారు.

# ఒక సరికొత్త రాజకీయానికి నాంది పలికిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

**తాడిపత్రిఅర్బన్, జులై 9 ప్రభాతవార్త**

తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన జె.సి అశ్మిత్‌రెడ్డి ఒక సరికొత్త రాజకీయానికి నాంది పలికారు. ఆయన ఎమ్మెల్యే అయినప్పటికి ఒక సామాన్య వ్యక్తిగా ప్రజల్లో ఒకడిగా కలిసిపోవడం ఆయనకు ఇష్టం. ఈ కాలంలో సర్పంచు అయితేనే అనుచరులతో మంది మార్బలంతో ఆడంబరంగా దర్పం చూపించే వాళ్లు చాలా మంది వున్నారు. అందుకు భిన్నంగా తాడిపత్రి నియోజకవర్గం ఎమ్మెల్యేగా దాదాపు 30 వేల ఓట్ల మెజార్టీతో జె.సి అశ్మిత్‌రెడ్డి గెలుపొంది తాడిపత్రిలో తిరుగులేని జె.సి కుటుంబం వారసునిగా వుంటూ ఎలాంటి ఆర్భాటాలు లేకుండా కనీసం గన్‌మెన్ కూడా లేకుండా పోలీసుల ఎస్కార్ట్ లేకుండా ఒక సాధారణ వ్యక్తిగా తాడిపత్రి పట్టణ ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ వారి సమస్యలను వింటూ ఒక సరికొత్త రాజకీయానికి నాంది పలుకుతున్నారు. ఎమ్మెల్యే అంటే ప్రజా నాయకుడు కాదు ప్రజా సేవకుడు అనే విధంగా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి కార్యాచరణ వుందనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదని చెప్పవచ్చు. ఎమ్మెల్యే అంటే ఇలా వుండాలంటూ తాడిపత్రి ప్రజలు చర్చించుకుంటూ ఉండడంతో ఇప్పుడు తాడిపత్రి నియోజకవర్గంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి హాట్ టాఫిక్‌గా మారిపోయారు. మున్ముందు కూడా ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ప్రజానాయకునిగా కొనసాగి రాష్ట్రంలోనే ఉత్తమ శాసనసభ్యునిగా పేరు సంపాదించాలని తాడిపత్రి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టించి ప్రజా మన్ననలు పొందాలని తేదేపా శ్రేణులు ఆకాంక్షిస్తున్నారు.

# ద్విచక్ర వాహన దొంగలు అరెస్టు

- రూ.5,05,000 విలువ గల ద్విచక్ర వాహనాలకు స్వాధీనపరచుకున్న పోలీసులు



పట్టుకున్న వాహనాలు, నింధితులను చూపుతున్న పోలీసులు

**ధర్మవరం రూరల్, జులై 9 ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో ధర్మవరం పట్టణంలో ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతూన్నాయి. ఈ నేపథ్యంలో పట్టణ వన్‌టౌన్ సిఐ సుబ్రహ్మణ్యంఈ వాహనాల చోరీ కేసులో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన ఇబ్బందిని కొన్ని టీములను ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాల దొంగలించిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసి కోర్టుకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణంలోని బడే షాప్ వీధికి చెందిన గుర్రంపాటి రాకేష్ రణదీప్, ధర్మవరం పట్టణానికి చెందిన బోయ వీధికు చెందిన నీలి సతీష్‌కుమార్, మేకల నరసింహులు, రాబడిన సచామారం మేరకు కూలి పని చేసుకుటూ వీరు జీవనం కొనసాగించేవారని, మద్యంతోపాటు చెడు వ్యసనాలకు అలవాటు పడి చెడు వ్యసనాలను తీర్చుకోవడానికి వారు సంపాదన సరిపడనందునెలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలన్న ఉద్దేశ్యంతో పథకం ప్రకారం, ఇప్పటికీ రెండు నెలల రకితం సాలే వీధి మాధవ నగర్, రాఘవేంద్ర స్వామి ఫంక్షన్ హాల్, పిఆర్‌టి వీధి తదితర ప్రదేశాలలో ఇంటిలో పార్కు చేయబడిన ఏడు టివిఎస్ ఎక్సెల్, ఒక అపాచీ బండిని దొంగతనం చేయడం జరిగిందని తెలిపారు. దొంగతనంకు ఉపయోగించే ఒక కటింగ్ బ్లేడు ఒక వైరు కట్టర్లను వారి వద్ద నుంచి స్వాధీనం పరుచుకోవడం జరిగిందని తెలిపారు. పై ముగ్గురు ముద్దాయిలలో గుర్రంపాటి రాకేస్ రణదీప్ నీలి సతీష్‌కుమార్‌లు అరెస్టు చేసి వారి నుంచి ప్రాపర్టీని స్వాధీన పర్చుకొని కోర్టుకు పంపడం జరిగిందని తెలిపారు. పై కేసులో రెండవ ముద్దాయి అయినటువంటి మేకల నరసింహులు అరెస్టు కావలసి ఉందని తెలిపారు. ఈ నెల 9వ తేది మధ్యాహ్నం 3 గంటల సమయంలో పట్టణంలోని శివానగర్ శివాలయం దగ్గర ఉన్నపాడుబడిన ఇంటి ముందర రాబడిన రహస్య సమాచారంకు వెళ్లి, సిఐ సుబ్రహ్మణ్యంతోపాటు ఏఎస్ఐ 1052, బిసిలు 707, 1498, 1499, 2998, 3638 సహాయముతో అరెస్టు చేయడం జరిగిందన్నారు. మొత్తం 12 ద్విచక్ర వాహనాలను (విలువ రూ.5,05,000) స్వాధీనంచేసుకుని అరెస్టు చేసి, కోర్టుకు పంపడం జరిగిందన్నారు. ఈ కేసును చేధించిన సిఐ సుబ్రహ్మణ్యం, ఏఎస్ఐ పుట్టప్ప, కానిస్టేబుళ్లు వెంకటేష్, బయన్న, అబ్దుల్లా, ఆదినారాయణ, నాగేశ్వరరావులను డిఎస్పీ శ్రీనివాసులు అభినందించారు.

# బ్యాంక్ ఖాతాల వివరాలు ఎవ్వరికీ ఇవ్వకండి

## - జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి





ఏయిర్ పోర్టులో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న దృశ్యాలు



**శ్రీసత్యసాయిజిల్లా, జులై 09, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజలు తమ యొక్క బ్యాంకు ఖాతాల వివరాలను గోప్యంగా ఉంచుకోవాలని, ఎవరికీ ఇవ్వరాదని శ్రీసత్యసాయిజిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సూచించారు. ఇటీవల కాలంలో వెలుగు చూస్తున్న కొత్తరకాలైన సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్‌పి ఛాంబర్ నందు జిల్లాఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ట్రేడింగ్ మోసాలు, హనీట్రాప్, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్లను విడుదల చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఫోన్‌కాల్స్, మరియు మెసెజ్‌లు చేస్తుంటారని వీటి పట్ల అప్రమత్తంగాఉండాల న్నారు. అలాగే ఒంటరిగా ఉంటున్నాం, కొత్త స్నేహితులు కావాలని హనీ ట్రాప్స్ ద్వారా ముగ్గులోకి దింపి న్యూడ్ వీడియో కాల్స్ రికార్డు చేసి డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేస్తారని, వీటిపై స్పందించరాదన్నారు. కెవైసి పేరుతో మోసపూరిత మెసెజ్‌లు, కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ ఫిర్యాదుల కోసం 1930 నెంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ముఖ్యంగా యువత గంజాయి మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నదని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ఎఆర్‌డిఎస్‌పి జడ్‌విజయ్‌కుమార్, సోషల్ మీడియా సైబర్‌క్రైం ఇన్‌స్పెక్టర్ హేమంత్‌కుమార్, డిసిఆర్‌బి సిఐ శ్రీహర్ష, ఆర్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



సైబర్ నేరాలపై పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయి ఏయిర్‌పోర్టులో మాక్‌డ్రిల్**

ప్రమాదక పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలా ఎదుర్కొని నిలువరించే విధానంపై డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ సిబ్బందిచే మంగళవారం శ్రీసత్యసాయి ఏయిర్‌పోర్టు నందు విమానాశ్రమంలో ఎఆర్ డిఎస్‌పి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏయిర్‌పోర్టు సిఐ బొజ్జప్ప, ఆర్ఐ చంద్రశేఖర్‌లు సిబ్బంది చే మాక్ డ్రిల్ నిర్వహించారు. ముఖ్యంగా డాగ్‌స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌సిబ్బంది చే బాంబులు ఎలా పసిగట్టాలి, ఏ విధంగా నిర్వీర్యం చేయాలి, ప్రమాదం నుండి ఎలా తప్పించాలి తదితర విషయాలపై మాక్ డ్రిల్ రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విమానాశ్రయ సిబ్బంది పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బందితో ఒకే రోజు పింఛన్లు పంపిణీ చేయించి చంద్రబాబు చరిత్ర సృష్టించారు

## - జిల్లా సర్వసభ్య సమావేశంలో ఎంఎస్.రాజు, జడ్పిటిసి ఉమేష్

**అగళి, జులై 9 ప్రభాతవార్త**

వాలెంటీర్లతో పెన్షన్లు ఇప్పించాలని వైఎస్ఆర్‌సిపి జడ్పిటిసి సభ్యులు కోరగా అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మీరు చెప్పినట్లు వినాలా.. మీ పార్టీకి అనుకూలంగా ఉన్నవారు వాలెంటీర్లుగా ఉన్నారని, వారితో ఎందుకు ఇప్పిస్తాం.. సచివాలయ సిబ్బంది ఉన్నారుకదా సమస్యలు లేకుండా పెన్షన్లు పంపిణీ చేసి చూపించాం కదా అని అన్నారు.

3వేల రూపాయల నుంచి 4వేల వరకు ఒకేసారి పెన్షన్ పెంచి సచివాలయ సిబ్బందితో ఆరోజే పెన్షన్ పంపిణీ చేయించి చరిత్ర సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదని జిల్లా సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి ఉమేష్ అన్నారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం 2 నుంచి 3వేలకు పెన్షన్ ఇవ్వడానికి ఐదేళ్ల పడితే చంద్రబాబునాయుడు మొదటి సంతకం పెన్షన్ పెంపుపై పెట్టి బకాయిలతోపాటు ఒక్కొక్కరికి 7వేలు ఇచ్చిన ఘనత చంద్రబాబుదు అన్నారు. పరిపాలనకు కేరాఫ్ అడ్రస్ బాబు అని పాడైన పాలనను, పాడైన రాష్ట్రాన్ని సరి చేసే బాధ్యత చంద్రబాబునాయుడు తీసుకున్నారన్నారు.

# సూర్యనారాయణ పై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలి

## - బి భాస్కర్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు

**పుట్టపర్తి రూరల్ జులై 09 ప్రభాతవార్త**



డిఆర్‌ఓ కొండయ్యకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు.

ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఐక్య వేదిక నాయకులు కె ఆర్ సూర్యనారాయణపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బి భాస్కర్‌రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం పట్టణంలోని గోకులం నుండి జిల్లా సంఘం ఉద్యోగనాయకులు కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక ప్రమోజనాల కోసం పోరాడిన రాష్ట్ర అధ్యక్షుడు పై అక్రమ కేసులు బనాయించిందని పేర్కొన్నారు.ఉద్యోగ కార్మిక ఉపాధ్యాయ వర్గాలలో ఆత్మాభిమానం దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వం ప్రవర్తించింది అన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం కృషి చేసిన అధ్యక్షునిపై ఉన్నత అధికారులు సైతం అనుచిత వ్యాఖ్యలు చేసి కించపరిచారన్నారు. వెంటనే అక్రమ కేసలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టరేట్ లో డిఆర్ఓ కొండయ్యకు అనంతరం కలెక్టరేట్ లో డిఆర్ఓ కొండయ్యకు వినతి ప్రతం నమర్పించారు.తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, గోవిందప్ప, హేమేనాయక్ గోపి పుట్టపర్తి తాలుకా అధ్యక్షులు రవీంద్రరెడ్డి వన్నప్ప అబ్దుల్ ఖాదర్ సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి... ఎస్సై



విలేకర్లతో మాట్లాడుతున్న ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి...

**డి.హీరేహాళ్, జూలై 09 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగే మొహరం వేడుకలను ప్రజలు ప్రశాంత మైన వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో ఆయన డి.హీరేహాళ్ పోలీస్‌స్టేషన్లో విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. మొహరం పండుగ సందర్భంగా పీర్లచావడిలు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. స్థానికంగా ఉన్న గ్రామ పెద్ద ఏదైనా సంఘటన జరిగితే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కక్షలు, కార్పణ్యాలకు పోకూడదన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుంటే పోలీసులు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారన్నారు. అలాగే గ్రామాల్లో పోలీసుల ఫికేట్ నిర్వహిస్తామన్నారు. కావున ప్రజలు ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని సూచించారు.

# రోబోటెక్‌పై విద్యార్థులకు అవగాహన



విద్యార్థిని సన్మానిస్తున్న నవోదయ సిబ్బంది

**లేపాక్షి, జూలై 9 ప్రభాతవార్త**

మండల కేంద్రానికి సమీపంలోని జవహర్ నవోదయ విద్యాలయంలోని విద్యార్థి అమెరికాలోని ఫాసిల్ రైజ్ హైస్కూల్ యుఎస్ఎలో చదువుతున్న విద్యార్థి గవ్వల విష్ణుతేజ్ విద్యార్థులకు రోబోటెక్ పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోబోటెక్ అండ్, సిస్టం ప్రొజీషన్ అనే అంశంపై సంపూర్ణ అవగాహన కల్పించారు. రోబోటెక్, సిస్టం ప్రొజీషన్ అనే అంశంపై సంపూర్ణ అవగాహన కల్పించారు. రోబోటెక్‌లకు వాటి నమూనాల తయారీని విద్యార్థులకు వివరించారు. సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానాన్ని రోబోటెక్ అంటారని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ యంత్రాల తదితర అంశాలపై రోబోటెక్ ముడిపడి వుంటుందన్నారు. హలో విశ్వ విద్యాలయాల్లో కూడా రోబోటిక్‌లో విద్యార్థులకు డిగ్రీలు అందచేయడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో వున్న దేశాల్లో కూడా ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోబోటెక్ పరిచయం చేశారన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో కూడా సాఫ్ట్‌వేర్ పాఠశాలల్లో రోబోటెక్ పాఠాలు చెబుతున్నారని ప్రయోగాత్మకంగా వివరించారు. అనంతరం జవహర్ నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు, జవహర్ నవోదయ సిబ్బంది ఆ విద్యార్థిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఇటి ఆసిఫ్‌అలీఖాన్, జవహర్ నవోదయ విద్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11 నుండి ధరల నియంత్రణకు ప్రత్యేక కౌంటర్లు



జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ పి.అభిషేక్‌కుమార్

**పుట్టపర్తి, జులై 09, ప్రభాతవార్త**

ఈ నెల 11వ తేది నుండి పెనుకొండ, కదిరి, ధర్మవరం, హిందూపురం నందు ధరల నియంత్రణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ వినియోగదారులకు స్థిరమైన ధరలకునిత్యవసర సరుకులు సరఫరాచేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కంది పప్పు, బిపిటి/సోనామసూరిరకం మారెకెట్‌లో 181లు, 55.85, 52.40లుగా ఉంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి కందిపప్పును రూ.160లకు, బిపిటి లేదా సోనామసూరి బియ్యం రూ.49, రూ.48లుగా విక్రయించడం జరుగుతుందన్నారు. ధర్మవరంలోని పిఆర్‌టి సర్కిల్, పెనుకొండలోని ఎంపిడిఓ కార్యాలయం కాంప్లెక్స్‌లోని 9వ రూములో, కదిరిలోని రాయచోటి రోడ్‌లో గల టెంపుల్ రూములో, హిందూపురంలోని మున్సిపల్ కాంప్లెక్స్‌లో 14వ రూంలో నిర్వాహించడం జరుగుతుందన్నారు.